# <u>పత్రికా ప్రకటన</u>

తేది.04.11.2017.

# వనం మనం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లలో మొక్కలు నాటిని పోలీస్ సిబ్బంది

ఆధునిక సమాజంలో చెట్ల ఆవశ్యకత, సమాజంపై పర్యావరణ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గౌ॥ ముఖ్య మంత్రి గారి ఆలోచనలను ఆచరణలో పెట్టి దానికి అనుగుణంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పచ్చదనం, సుందరీకరణ, ఎకోఫ్రెండ్లీలో భాగంగా పర్యావరణ కాలుష్యం, అధిక ఉష్ణోగ్రతలు తగ్గించడానికి "వనం-మనం" కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. విజయవాడ నగర చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ప్రతి ఇంటిలో మరియు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలనే దృఢ సంకల్పంతో ముఖ్యంగా విద్యార్ధులు మరియు యువతను ఇందులో భాగస్వాములుగా చేయడానికి సంకల్పించడం జరిగింది. ఎందుకంటే రాబోయే భావితరాలకు వారసులు, దిశా, నిర్దేశకులు పిల్లలే మరియు యువతే కాబట్టి. మొక్కతో పాటే ఎదిగే పిల్లలు తాము నాటిన మొక్కలు వృక్షాలుగా మారడాన్ని వారు ఆస్వాధించి, ఆనందిస్తారనే సద్దుదేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ॥ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మన నూతన రాజధాని అమరావతిని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రదేశంగా తీర్చి దిద్దడానికి మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ నేపధ్యంలో చేపట్టిన "వనం మనం" "హరితతాంధ్రప్రదేశ్" "నీరు-చెట్టు" తదితర కార్యక్రమాలను విజయవాడ నగర పోలీస్ శాఖ ఒక మహా యజ్ఞంలా సంకల్పించి కళాశాల, పాఠశాల విద్యార్ధులు, సమాజంలో యువత, ప్రజలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతోంది.

"వనం మనం" కార్యక్రమంలో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ముందుగా విజయవాడ నగరంలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటే ప్రోగ్రామ్‌ను ది.04.11.2017వ తేది ప్రారంభించి, వివిద రకాల జాతులతో కూడిన మొక్కలను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --